RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు


www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 111 పేజీలు - 08 గురువారం 19 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక




**పాఠకులకు శ్రేయోభిలాషులకు మరియు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు**

పాఠకులకు శ్రేయోభిలాషులకు మరియు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అధికారులు అనధికారులకు శ్రీ పరాభవనామ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు.. ఉగాది పర్వదినాని పురస్కరించుకొని నేడు మా కార్యాలయం సెలవు కనుక, శుక్రవారం మా పత్రిక వెలబడవు. తిరిగి శనివారం మీ ముందుకు వెలుపడతాయి.



# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

● తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం ● చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం ● సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం ● గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్ ● ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు ● కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి ● జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా..? ● గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 18 :** గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన మిగతా2లో...

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

రాజ్యసభ ఓ ఓపెన్ యూనివర్సిటీ

సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం

రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ

మాతో ప్రేమాయణం..మోడీతో అనుబంధం

దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 18:** రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు.రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు. మిగతా2లో...

## 22న నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం


మండలి చైర్మన్, స్పీకర్, కేటీఆర్, హరీశ్‌ను ఆహ్వానించిన మంత్రి తుమ్మల



2లో

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

● డిపిఆర్ లేదు..ప్రణాళిక లేకుండా ఎలా..? ● మూసీ ప్రక్షాళనపై స్పష్టత లేని ప్రభుత్వం ● పేదల ఇళ్లు కూల్చివేత దారుణం ● బఫర్ జోన్ నిర్ణయంలోనూ అస్పష్టత ● అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్ ● ప్రభుత్వ తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 18 :** మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ మిగతా2లో...



# ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

నాలుగు అంతస్థుల భవనం అగ్నికి ఆహుతి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 18 :** ఢిల్లీలోని పాలెంలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. రామ్ చౌక్ మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు మిగతా2లో...

## ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు



2లో

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

● నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ ● 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ● ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 18 :** మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా మిగతా2లో...

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

గత పాలకలు తీరుతో ప్రాజెక్టులో జాప్యం

నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం

నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత



**తొలి అక్షరం/అమరావతి,మార్చి 18 :** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో

మిగతా2లో...

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విభేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించ బోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ ప్రక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళు ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతీపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయీ హైటెక్ సిటీని పూర్తి చేశారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

(మొదటి పేజీ తరువాయి)

అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# అప్పులబాధతో కొడుకు.. గుండెపోటుతో తల్లి మృతి

- జగిత్యాల జిల్లాలో విషాద ఘటన

**తొలి అక్షరం/జగిత్యాల,మార్చి 18 :** జగిత్యాల అర్బన్ మండలం మోతెలో విషాదం నెలకొంది. తల్లి, కొడుకు ఒకే రోజు మృతి చెందారు. గ్రామానికి చెందిన దొడ్ల సంపత్ (25) అనే యువకుడు అప్పుల బాధతో మంగళవారం సాయంత్రం ఆత్మహత్యకు యత్నించాడు. కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా.. బుధవారం మృతి చెందాడు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కొడుకు మృతితో ఏడుస్తూ అతడి తల్లి మల్లవ్వ (60) గుండెపోటు వచ్చి కుప్పకూలింది. అదే ఆస్పత్రిలో చికిత్స అందించినప్పటికీ ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

# ఇరాన్‌కు వరుస ఎదురు దెబ్బలు

- ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ హతం
- ప్రకటించిన ఇజ్రాయిల్ రక్షణమంత్రి



**తొలి అక్షరం/టెహ్రాన్,మార్చి 18 :** సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనే మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారంనాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులు ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే ఇస్మయిల్ ఖతీబ్ మృతి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికారులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 టార్గెట్లను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తోసిపుచ్చారు. శాంతికి ఇది సమయం కాదని, ఓటమిని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని చెప్పారు.

# ఢిల్లీ అగ్నిప్రమాదంలో 9మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్‌ఎ÷-లోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స్ షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫ్లోర్లలో ఆ ఇంటి యజమానులు ఉంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉన్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ÷ర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక్ బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

# ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 18 :** తెలుగు ప్రజలను ప్రముఖులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉభయ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు. కొత్త సంవత్సరంలో అంతా శుభం జరగాలని ఆకాంక్షించారు. గవర్నర్లు అబ్దుల్ నజీర్, శుక్లా, సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి, విపక్ష నేతలు కెసిఆర్, జగన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ కూడా తెలుగు ప్రజలకు ఉగాధి శుభాకాంక్షలు తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటినుంచిశ్రీ పరాభవ నామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ముఖ్యమంత్రి అభిలషించారు. గత సంవత్సరం ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని సీఎం గుర్తు చేశారు. ఈ ఏడాదిలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం అన్నారు.

# మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నరకోట్ల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.. లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్‌మిట్ చేయలేదని అప్పుడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక్ లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం.. దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట్ వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# తెలంగాణ సిఎస్ పదవీకాలం పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 18 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పదవీ కాలం పొడిగింపుపై గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఆయన సర్వీసును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ఉత్తర్వులు అందాయి. తాజా పొడిగింపుతో రామకృష్ణారావు జూన్ నెలాఖరు వరకు తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. వాస్తవానికి రామకృష్ణారావు గతేడాది ఆగస్టు 31నే పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే.. రాష్ట్రంలో పాలనాపరమైన అవసరాలు, కీలక ప్రాజెక్టుల అమలు దృష్ట్యా ఆయన సేవలు మరికొంత కాలం అవసరమని భావించిన ప్రభుత్వం, గతంలోనే ఏడు నెలల పొడిగింపు కోరింది. ఆ గడువు ఈ ఏడాది మార్చి 31తో ముగియనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కేంద్రానికి విన్నవించగా, సానుకూల స్పందన లభించింది.

# 22న నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**తొలి అక్షరం/హైదరాబాద్, మార్చి 18 :** సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈ నెల 22న ప్రారంభించనున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ ఫ్యాక్టరీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలంటూ మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ప్రతిపక్ష సభ్యులు కేటీఆర్, హరీశ్‌రావుకు ఆహ్వానాలు అందించినట్టు వెల్లడించారు.మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిదులందరికీ ఆహ్వానాలు అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు రైతు ఉత్సవాలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నా రు. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ దగ్గర రూ.80 కోట్లతో నిర్మించే రిఫైనరీ యూనిట్‌కి శంకుస్థాపన చేయనున్నట్టు మంత్రి తెలిపారు.



## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి అండగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**తొలి అక్షరం/ఏన్కూర్ మార్చి 18:** ఏన్కూరు మండలం ఆరికాయలపాడు గ్రామానికి చెందిన ఏలుగోటి నరేందర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన వెంటనే వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారి వ్యక్తిగత సిబ్బంది వెంటనే స్పందించారు. కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వర రావు అందించిన సమాచారంతో, నరేందర్ రెడ్డి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించబడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి చికిత్సకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. ఎమ్మెల్యే చొరవతో నీమ్స్ ఆసుపత్రిలో నరేందర్ రెడ్డికి అవసరమైన వైద్యసేవలు అందుతున్నాయని సమాచారం. ఈ సహకారం పట్ల నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

## రామన్నపేట మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**- శంబాల వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు**



**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 19:** రామన్నపేట మండల ప్రజలకు లక్ష్మాపురం కొత్తగూడెం గ్రామల ప్రజలకుకాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖల అధికారులకువివిధ పార్టీల నాయకులకు పత్రికా మిత్రులకు ప్రజాసంఘాల నాయకులకు మహిళలకు ఉగాది శుభాకాంక్షలుఈ ఉగాది పండుగ నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను

## ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు


**- గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం**




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 19:** రామన్నపేట మండల ప్రజలకు ఇంద్రపాలనగరం గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు ఈ తెలుగు నూతన సంవత్సరం నుంచి గ్రామ ప్రజలు మండల ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఆర్థికంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు మీ గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం

## రామన్నపేట మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**- కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**




**తొలి అక్షరం/రామన్నపేట మార్చ్ 19:** రామన్నపేట మండల ప్రజలకు పల్లివాడ గ్రామ ప్రజలకుటిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖల అధికారులకువివిధ పార్టీల నాయకులకు పత్రికా మిత్రులకు ప్రజాసంఘాల నాయకులకు మహిళలకు ఉగాది శుభాకాంక్షలుఈ ఉగాది పండుగ నుంచి ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను


# శుభారంభానికి నాంది... ఉగాది వేడుకలకు సిద్ధమైన నరసింహులపేట

**నరసింహులపేటలో ఉగాది మహోత్సవాల ఆధ్యాత్మిక శోభ**

**శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు**

**సాయంత్రం 'క్రోధినామ' సంవత్సర పంచాంగ శ్రవణం**

**భక్తులకు ఉగాది పచ్చడి, తీర్థప్రసాదాల పంపిణీ**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 18:** నరసింహులపేట, మండల కేంద్రంలోని తెలుగు ప్రజల నూతన సంవత్సరాది 'ఉగాది' పర్వదినాన్ని పురస్కరించుకుని నరసింహులపేట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి సమేత ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అత్యంత వైభవంగా మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతుండగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముందని ఆలయ ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ తెలిపారు. ఉగాది పర్వదినం సందర్భంగా వేకువజాము నుంచే ఆలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. స్వామివారికి పంచామృత అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అర్చనలు చేపట్టనున్నారు. అనంతరం స్వామివారిని నూతన వస్త్రాలతో, పుష్పాలతో అలంకరించి దర్శనార్థం భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు. ఆలయ ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, రంగురంగుల పూలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. భక్తులకు సంప్రదాయబద్ధంగా ఉగాది ప్రత్యేకతను తెలియజేసే షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని, తీర్థప్రసాదాలను పంపిణీ చేయనున్నారు. ఉగాది పచ్చడి ద్వారా జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని అందిస్తుందని అర్చకులు పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు ఆలయ ప్రాంగణంలో 'క్రోధినామ' నూతన సంవత్సర పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సంవత్సర ఫలితాలు, గ్రహగతులు, వర్షపాతం, వ్యవసాయ పరిస్థితులు, ఆదాయ-వ్యయాల అంశాలను భక్తులకు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ మాట్లాడుతూ ఉగాది పండుగకు ఉన్న విశిష్టతను వివరించారు. "ఉగాది అనేది కేవలం కొత్త సంవత్సరం ప్రారంభం మాత్రమే కాదు, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. చైత్ర మాసపు కొత్త చిగురుల మాదిరిగా మన జీవితాల్లో కొత్త ఆశలు, సంకల్పాలు మొలకెత్తాలి. ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు మన జీవితంలోని అనుభవాలను సూచిస్తాయి. ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ మహోత్సవాల సందర్భంగా నరసింహులపేట మండలంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. ఉగాది వేడుకలు స్థానికంగా సంప్రదాయం, భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలువనున్నాయి.

# ప్రజా బాటలో ప్రకాశించిన విద్యుత్ సేవలు నర్సింహులపేటలో సమస్యలకు ముగింపు

**సమ్మర్ యాక్షన్ ప్లాన్‌తో గ్రామాల్లో ఆధునిక ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు**

**లో వోల్టేజ్, ఓవర్‌లోడ్ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి దృఢ చర్యలు**

**వినియోగదారుల భద్రతే ప్రధానం విద్యుత్ అధికారుల స్పష్టమైన సూచనలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 18:** నర్సింహులపేట మండలంలో విద్యుత్ సమస్యలకు చెక్ పెట్టే దిశగా విద్యుత్ శాఖ చేపట్టిన "ప్రజా బాట" కార్యక్రమం విశేషంగా విజయవంతమైంది. మరిపెడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగింది. గ్రామాల్లో చాలా కాలంగా కొనసాగుతున్న ఓవర్‌లోడ్, లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సరికొత్త సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. జగ్గుతండా, గొపాతండా, నాగారం, కొత్తతండా, అమ్మరియాతండా, నరసింహులపేట కాలనీ, పడమటిగూడెం గ్రామాల్లో ఈ ఏర్పాట్లు పూర్తి చేయడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమానికి తొర్రూర్ డివిజనల్ ఇంజనీర్ బి. రవి హాజరై పనులను పరిశీలించారు. స్థానిక సర్పంచ్‌లు అజమీరా సత్తేమ్మ, భూక్యా సోని, అజ్మీరా రాజేందర్, పెద్ద మాములు యాకయ్య, ఏడిఈ మరిపెడ శ్రీనివాస్, ఏఈ ఆర్. పాండు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఆధునిక సాంకేతికతతో కూడిన పరికరాలు, మెరుగైన వైర్లను ఉపయోగిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఇంటి సర్వీస్ వైర్లు ఎక్కడా వేలాడకుండా, పోలె నుంచి నేరుగా కనెక్షన్ తీసుకుని మీటర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల వద్ద ఎలాంటి లోపాలు కనిపించినా స్వయంగా తాకరాదని, వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. అదేవిధంగా, వినియోగదారులు తమ సమస్యలను 1912 హెల్ప్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరుతూ, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు. మొత్తానికి, "ప్రజా బాట" కార్యక్రమం ద్వారా నర్సింహులపేట మండలంలో విద్యుత్ వెలుగులు మరింత ప్రకాశవంతమై, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా కీలక ముందడుగు పడింది.

# రాష్ట్ర ధార్మిక సెల్ కన్వీనర్‌గా అన్నావజ్జుల సూర్యప్రకాశ్‌కు మరోసారి బాధ్యతలు

- **రెండోసారి అవకాశమిచ్చిన భాజపా రాష్ట్ర నాయకత్వం**
- **పార్టీ బలోపేతమే లక్ష్యమని సూర్యప్రకాశ్ స్పష్టం**
- **దేవాలయాల భూముల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని హామీ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 18:** నర్సింహులపేట :తెలంగాణ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ధార్మిక సెల్ కన్వీనర్‌గా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన అన్నావజ్జుల సూర్యప్రకాశ్‌ను మరోసారి నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కో-కన్వీనర్‌గా నిరంజన్ దేశాయ్‌ను కూడా ఎంపిక చేశారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, సేవలను గుర్తించిన భాజపా అధిష్ఠానం ఈ అవకాశాన్ని రెండవసారి కల్పించడం విశేషంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా అన్నావజ్జుల సూర్యప్రకాశ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవుల కోసమే కాకుండా పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాల భూముల పరిరక్షణ, ఆక్రమణల నివారణ కోసం కృషి చేస్తానని తెలిపారు. ఇక సూర్యప్రకాశ్ ఎంపికపై మహబూబాబాద్ జిల్లా భాజపా శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన నాయకత్వంలో ధార్మిక కార్యకలాపాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# లీకేజీ సమస్యకు సత్వర పరిష్కారం: ప్రజల ముంగిటకే పాలన!

**మారుతి నగర్ వార్డు మెంబర్ షేక్ హసీనా చొరవతో ముగిసిన నీటి వృధా**

**బురదమయమైన రోడ్డుకు విముక్తి.. హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు**

**కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే చేతల ప్రభుత్వం: వార్డు మెంబర్ స్పష్టీకరణ**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి18:** నరసింహులపేట, మండల కేంద్రంలోని మారుతి నగర్ 6వ వార్డులో గత కొన్ని రోజులుగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. నర్సింహులపేట నుండి పడమటి గూడెం వెళ్ళే ప్రధాన రహదారిపై ఉన్న మంచినీటి నల్ల పైపు లీకేజీ కావడంతో భారీగా నీరు వృధా కావడమే కాకుండా, రోడ్డు అంతా బురదమయంగా మారి ప్రయాణికులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. **వెంటనే స్పందించిన వార్డు మెంబర్:** స్థానికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను 6వ వార్డు మెంబర్ షేక్ హసీనా దృష్టికి తీసుకురాగా, ఆమె తక్షణమే స్పందించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని సమన్వయం చేసుకుని, స్వయంగా పర్యవేక్షించి లీకేజీ ఉన్న ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించారు. పైపు కనెక్షన్ సవరించడంతో నీటి వృధా అరికట్టబడింది. ఈ సందర్భంగా షేక్ హసీనా మాట్లాడుతూ.. "ప్రస్తుతం వేసవి కాలం కావడంతో నీటి విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాలి. అనవసరంగా నీటిని వృధా చేయకుండా, అవసరానికి తగినట్లుగా వాడుకోవాలి" అని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటిని పరిష్కరించడంలో తాను ఎప్పుడూ ముందుంటానని ఆమె హామీ ఇచ్చారు. సమస్యను గుర్తించిన వెంటనే పరిష్కారం చూపిన షేక్ హసీనాపై కాలనీవాసులు ప్రశంసల జల్లు కురిపించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదు.. ఇది ప్రజా సమస్యలు తీర్చే చేతల ప్రభుత్వం" అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నేషనల్ కుంగ్ ఫూ కరాటే పోటీల్లో యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18:** షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన రతన్ టాటా ఆల్ నేషనల్ కుంగ్ ఫూ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. వివిధ విభాగాల్లో పోటీ పడిన విద్యార్థులు తమ మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యంతో ప్రథమ, ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. స్పైరింగ్ విభాగంలో 8వ తరగతి విద్యార్థి హర్షిత్ , 2వ తరగతి విద్యార్థి దేవాన్ష్ ఇద్దరు ప్రథమ బహుమతి సాధించారు. కట్ట విభాగంలో నిహారిక అద్భుత ప్రదర్శన కనపరిచి ప్రథమ బహుమతి సాధించిది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ బహుమతులు అందజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం గర్వకారణమని, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన బాలరాజు మాస్టర్, అహ్మద్ మాస్టర్‌లను అభినందించారు.

# ప్రభుత్వం స్పందించాలి

**● ఎంఏ వహీద్ పెస్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 19:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ ను వంద పడకల హాస్పిటల్ గా మార్చాలని నిరాహార దీక్ష చేస్తున్న సిపిఎం పార్టీ నాయకులకు ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం తెలిపారు. పూలమాలలు వేసి అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ వహీద్, ప్రధాన కార్యదర్శి తోల్పునూరి చంద్రశేఖర్, కోశాధికారి గంగుల వెంకట్ రెడ్డి, సభ్యులు తాటిపాముల నవీన్, కొత్త గణేష్, నీల ఐలయ్య, భాష బోయిన బిక్షం, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సర్పంచ్ పల్లివాడ**





**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 19:** పల్లివాడ గ్రామంలో 90 రోజుల ప్రణాళికల భాగంగా స్కూలుకు వెళ్లి పరిశీలించడం అయినది అందులో భాగంగానే పిల్లలతో సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు. గ్రామపంచాయతీ సెక్రటరీ వెంకటేశం స్కూలు ప్రధా నోపాధ్యాయులు సుధారాణి మధు స్కూల్ టీచర్లు పాల్గొని పిల్లలతో మధ్యాహ్న భోజనము చేయడంజరిగింది ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు ఉగాది పచ్చడి తయారు చేసి సర్పంచ్ కి స్కూల్ టీచర్లకు గ్రామ పెద్దలకు అందించి ఉగాది వేడుకలను నిర్వహించారు స్కూల్ ఆవరణంలో పిల్లలు చేతులు కడుక్కోవడానికి కాళ్లు కడుక్కోవడానికి ఉపయోగించే వృధా అయిన వాటర్ ను స్కూల్ ఆవరణంలో బాగా బురదగా మారుతుండడం గమనించి అక్కడ పిల్లలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ సోఫిట్స్ ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ లు స్కూల్ హెడ్మాస్టర్ సుధారాణి గ్రామపంచాయతీ సెక్రటరీ ఉపాధి హామీ ఇంజనీరు ప్రవీణ్ టెక్నికల్ అసిస్టెంట్ సుచరిత . కృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యానికి వరంగా నవరా రైస్

**ఆయుర్వేదంలో ఔషధ గుణాల బియ్యం**

**మధుమేహం నియంత్రణలో కీలక పాత్ర**

**కీళ్ల నొప్పులు, నరాల బలహీనతకు ఉపశమనం**

**కేరళలో ప్రత్యేక సాగుతో విశేష గుర్తింపు**

**సంతాన సమస్యల నివారణలో ఉపయోగకరం అంటున్న నిపుణులు**



**తొలి అక్షరం/ఇనుగుర్తి మార్చి 18:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని అయ్యగారి పెల్లి గ్రామానికి చెందిన వెంకన్న పటేల్ పోలీస్ పంట పండిస్తున్నారు దేశంలో వరి పంట ప్రధాన ఆహార వనరుగా కీలక స్థానాన్ని సంపాదించుకుంది. ఉత్తర భారతంలోని మంచు ప్రాంతాల నుంచి దక్షిణ భారత ఉష్ణ మండల రాష్ట్రాల వరకు అన్నం ప్రజల దైనందిన జీవితంలో విడదీయరాని భాగంగా మారింది. ఈ నేపథ్యంలో దేశీయంగా పండించే ప్రత్యేక బియ్యం రకాలు ఆరోగ్యపరంగా మరింత ప్రాధాన్యం పొందుతున్నాయి. అటువంటి ప్రత్యేక రకాలలో నవరా రైస్ ఒకటి. ఎర్రటి గింజలతో ఉండే ఈ బియ్యం ప్రాచీన కాలం నుంచే వినియోగంలో ఉందని చెబుతారు. 'నివార' అనే పేరుతో ప్రసిద్ధి చెందిన ఈ బియ్యం అనేక వ్యాధులను నివారించే లక్షణాలు కలిగి ఉండటంతో "నవరా రైస్"గా ప్రాచుర్యం పొందింది. ముఖ్యంగా కేరళలో విస్తృతంగా సాగు చేయబడే ఈ బియ్యం ప్రత్యేక ఔషధ గుణాలతో గుర్తింపు పొందింది. ఆయుర్వేదంలో నవరా రైస్‌కు విశేష స్థానం ఉంది. ఈ బియ్యంతో చేసిన ఆహారం సులభంగా జీర్ణమవుతుందని, అన్ని వయసుల వారు తీసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్, మధుమేహం, నరాల బలహీనత, క్షయ వంటి సమస్యల నివారణలో ఇది సహాయకారిగా పనిచేస్తుందని చెబుతున్నారు. నవరా బియ్యంలో అధికంగా ఉండే ఫైబర్ శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహంతో బాధపడుతున్నవారు దీన్ని ఆహారంలో చేర్చుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలోకి రావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే కీళ్ల నొప్పులు, మోకాళ్ల సమస్యలు, పక్షవాతం వంటి వ్యాధుల ఉపశమనంలో కూడా ఈ బియ్యం ఉపయోగకరంగా నిలుస్తోంది. కేరళ ఆయుర్వేదంలో నవరా రైస్‌తో ప్రత్యేక చికిత్సలు నిర్వహిస్తున్నారు. నవరా అన్నాన్ని గుడ్డలో కట్టి శరీరానికి మర్దన చేయడం ద్వారా ఎముకలు, కండరాలకు బలం చేకూర్చే విధానాలు అమలులో ఉన్నాయి. ఈ చికిత్సలు నరాల బలహీన తను తగ్గించడంలో సహాయ పడుతున్నాయని వైద్యులు చెబుతున్నారు .ఇక సంతాన సమస్యలతో బాధపడుతున్న పురుషులకు కూడా ఈ బియ్యం ఉపయోగపడుతుందని కొంతమంది నిపుణులు సూచిస్తున్నారు. శరీర ధారుఢ్యాన్ని పెంచి, ఫ్టున ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది తోడ్పడుతుందని పేర్కొంటున్నారు. వెంకన్న మాట్లాడుతూ, "ప్రాచీన కాలం నుంచి వస్తున్న నవరా రైస్ నిజంగా ప్రకృతి ప్రసాదించిన అమూల్య సంపద. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న వ్యాధులకు ఇది సహజ పరిష్కారంగా నిలుస్తోంది. ప్రజలు తమ ఆహారంలో ఈ బియ్యాన్ని చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని తెలిపారు.



# పిసిసి మార్పుపై మళ్లీ చర్చలు

**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో నాయకత్వంపై సమీక్ష అవసరమన్న అభిప్రాయం**

**ప్రస్తుత నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కొందరు నేతలు**

**2024 ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పార్టీ పరిస్థితిపై ఆత్మపరిశీలన**

**క్యాడర్‌లో ఉత్సాహం లోపించిందనే విమర్శలు**

**కొత్త నాయకత్వంపై చర్చలు మళ్లీ మొదలు**

**సుంకర పద్మశ్రీ పేరును ముందుకు తెస్తున్న కొంత వర్గం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 18:** అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో పీసీసీ ( పి సి సి ) మార్పుపై మరోసారి చర్చలు జోరందుకున్నాయి. రాష్ట్రంలో పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడం, ముఖ్యంగా 2024 ఎన్నికల్లో కనీసం ఒక స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోవడం నేపథ్యంలో నాయకత్వంపై సమీక్ష అవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కడప జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచింది. ఆ జిల్లా నుంచే రాష్ట్ర రాజకీయాలకు దిశా నిర్దేశం జరిగిన సందర్భాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఆ స్థాయి ప్రభావం కనిపించడం లేదని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంపై కొంతమంది నేతలు విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు జరిగినప్పటికీ, పార్టీ క్యాడర్‌లో ఆశించిన స్థాయిలో ఉత్సాహం కనిపించలేదని, పాత నాయకులు తిరిగి పార్టీలో చేరే పరిస్థితి కూడా ఏర్పడలేదని అంటున్నారు. కొత్త రాజకీయ సమీకరణాలు సైతం ఆశించిన విధంగా చోటుచేసుకోలేదని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అదేవిధంగా ప్రజా సమస్యల కంటే వ్యక్తిగత రాజకీయ అంశాలే ఎక్కువగా ప్రాధాన్యం పొందినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పార్టీకి నష్టం జరిగిందని కొందరు అభిప్రాయపడుతున్నారు. జిల్లా స్థాయిలో ఓటింగ్ శాతం పెరగకపోవడం, క్యాడర్‌తో అనుసంధానం లోపించడం వంటి అంశాలు కూడా చర్చనీయాంశమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పీసీసీ మార్పు అవసరమా అనే ప్రశ్నకు, "అత్యవసరం" అనే సమాధానం వస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2029 ఎన్నికల వరకు ఇదే పరిస్థితి కొనసాగాలా, లేక ఇప్పుడే కీలక నిర్ణయం తీసుకోవాలా అన్నది హైకమాండ్ ముందున్న ప్రధాన ప్రశ్నగా మారింది. ఇదిలా ఉండగా, ప్రత్యామ్నాయ నాయకత్వంగా సుంకర పద్మశ్రీ పేరును కొంతమంది నేతలు ప్రతిపాదిస్తున్నారు. కార్యకర్తలతో బలమైన అనుబంధం, స్పష్టమైన వైఖరి, పోరాట స్ఫూర్తి, కాంగ్రెస్ సిద్ధాంతాలపై నిబద్ధత వంటి లక్షణాలు ఆమెకు ఉన్నాయని వారు చెబుతున్నారు. అమరావతి రైతుల ఉద్యమంలో ఆమె పాత్ర, అలాగే రాహుల్ గాంధీ పాదయాత్రలో పాల్గొనడం ద్వారా ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకున్నారని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక వ్యక్తి లేదా ఒక కుటుంబానికి పరిమితం కాకుండా, ఒక సిద్ధాంతం మరియు ఉద్యమమని గుర్తుచేస్తూ, పార్టీ పునరుద్ధరణ కోసం సరైన నాయకత్వాన్ని ఎంపిక చేయాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# కొత్త సంవత్సరానికి శుభారంభం ఆంజనేయస్వామి ఆలయంలో ఉగాది వేడుకలు ఘనంగా


**నిజాంపేట్‌లో ఉగాది వైభవం పంచాంగ శ్రవణంతో నూతన సంవత్సరానికి ఆధ్యాత్మిక శ్రీకారం**


**శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, భక్తుల రద్దీకి ఏర్పాట్లు**

**పంచాంగ శ్రవణం ద్వారా సంవత్సర ఫలితాలపై స్పష్టత**

**ఉగాది సందేశం: కొత్త ఆశలు, కొత్త సంకల్పాలకు ఆహ్వానం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 18:** నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో కళకళలాడుతోంది. రేపు జరగనున్న ఉగాది వేడుకల కోసం ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించడంతో పాటు ముఖ్యంగా పంచాంగ శ్రవణం కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు రాము పంతులు మాట్లాడుతూ, ఉగాది పండుగ అనేది తెలుగు ప్రజల జీవితంలో అత్యంత ముఖ్యమైన ఆధ్యాత్మిక ఆరంభమని తెలిపారు. "ఉగాది అంటే 'యుగాది' యుగానికి ఆది. అంటే కొత్త సంవత్సరానికి శ్రీకారం. ఈ రోజు ప్రతి ఒక్కరూ పాత బాధలను మరచి, కొత్త ఆశయాలతో ముందుకు సాగాలని సంకల్పించాలి" అని అన్నారు. ఆయన మాట్లాడుతూ, పంచాంగ శ్రవణం ఒక గొప్ప సాంప్రదాయం అని, ఇది కేవలం రాశిఫలాలు చెప్పడం మాత్రమే కాదని, సమాజానికి మార్గదర్శకత్వం ఇచ్చే శాస్త్రీయ విధానం అని వివరించారు. "పంచాంగం ద్వారా గ్రహాల గమనాలు, ఋతువుల మార్పులు, వర్షపాతం పరిస్థితులు, వ్యవసాయ ఫలితాలు, ఆర్థిక స్థితిగతులు వంటి అనేక అంశాలపై ముందస్తు అవగాహన లభిస్తుంది. దీనివల్ల ప్రజలు తమ జీవన విధానాన్ని సరిచేసుకోవడానికి దోహదం అవుతుంది" అని పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, ఉగాది రోజున ఆలయ దర్శనం ఎంతో పుణ్యఫలితాన్ని ఇస్తుందని, ముఖ్యంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి దర్శనం ద్వారా భక్తులకు ధైర్యం, ఆరోగ్యం, విజయాలు లభిస్తాయని తెలిపారు. "ఈ ఆలయం ఎంతో పురాతన చరిత్ర కలిగి ఉండి, భక్తుల కోరికలను నెరవేర్చే క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఉగాది రోజు స్వామివారిని దర్శించుకోవడం ద్వారా సంవత్సరమంతా శుభఫలితాలు కలుగుతాయని విశ్వాసం ఉంది" అని అన్నారు. అలాగే ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరించిన ఆయన, జీవితం అనేక రకాల అనుభవాల సమ్మేళనం అనే సందేశాన్ని అందిస్తుందని చెప్పారు. "తీపి, చేదు, పులుపు, కారం వంటి రుచులు ఎలా ఉంటాయో, మన జీవితంలో కూడా సుఖదుఃఖాలు ఉంటాయి. వాటిని సమానంగా స్వీకరించే మనోభావాన్ని ఉగాది మనకు నేర్పుతుంది" అని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పంచాంగ శ్రవణం వినడానికి, ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి ఆహ్వానం పలికారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యే అవకాశముండడంతో తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉగాది పండుగను ఆధ్యాత్మికతతో, కుటుంబ సమేతంగా జరుపుకుంటూ, కొత్త సంవత్సరాన్ని సంతోషంగా ఆహ్వానించాలని అర్చకులు సూచించారు.






# దీక్షకు మద్దతుగా ప్రకటించిన డాక్టర్ అశోక్




**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 19:** రామన్నపేట మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి కోసం పోరాటం చేస్తున్న నాయకులకు మద్దతు తెలుపుతూ దీక్షను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ ప్రాంతంలో పుట్టి ఈ ప్రాంతం కోసం అందరూ కలిసికట్టుగా మద్దతు తెలిపి 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయుటకు ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఈ పోరాటం రానున్న తరాలకు మెరుగైన ఆరోగ్యం కోసం మన బాధ్యత సమాజం అందరూ సాగి సమస్యకు పరిష్కారం చూపిన వాళ్లమవుతామని. అందు కోసం దీక్ష చేసే నాయకులకు మద్దతు తెలిపి న్యాయమైన ప్రజల ప్రాణాలు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల రోగాలకు అందుబాటులో సేవలు రావడం జరుగుతుందని ఆరోగ్యం ఉంటే అన్ని మన దగ్గరికి వస్తాయి అందువలన రానున్న ఎన్నో రకాల రోగాలు వచ్చే అవకాశం ఉన్నందువల్ల ఇక్కడి ప్రజల అవసరార్థం 100 పడకల హాస్పిటల్ గా ఉంటే మెరుగైన డాక్టర్లు మెరుగైన వైద్యం మెరుగైన యంత్రాలను అన్ని రకాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటే ప్రతినిత్యం ప్రజలతో ప్రజల శ్రేయస్సు కోసం హాస్పిటల్ పని చేస్తుందని ప్రాథమిక చికిత్స నే పట్టలేని పరిస్థితిలో ఆసుపత్రి ఉండడం చాలా దారుణమని వాక్యానించారు అదేవిధంగా కొన్ని దేశాలు వైద్యరంగంలో నూతన టెక్నాలజీతో ప్రతి రోగాన్ని గుర్తిస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం చేస్తున్న రోజులువి మన ప్రభుత్వాలు మాత్రం ప్రథమ చికిత్స అందించకపోవడం చాలా దారుణం అని తెలియజేశారు గతంలో ప్రభుత్వాలు పట్టించుకోకుండా రామన్నపేట పై సవతి తల్లి ప్రేమ వలె చూస్తున్నందువల్ల ప్రజలు దిక్కుతోచని దిన స్థితిలో ఉన్నారని మంత్రులే వచ్చి హాస్పటల్ కు అన్ని రకాల వసతులు కల్పిస్తామని శిలాఫలకాలు వేసి నిధులు కేటాయించామని మొండి చేయి చూపించు రామన్నపేటకు హాస్పటల్ అందించలేక. హాస్పటల్లో అన్ని రకాల వ్యాధులకు మందు అందలేని పరిస్థితిలో ఉన్నది ఆపరేషన్లు అనేవి లేకుండా పోయాయి అందువలన 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేస్తే అన్ని రకాల డాక్టర్లు అందుబాటులో ఉంటారు అందుకే ప్రజా ప్రతినిధులందరూ పార్టీలకతీతంగా మద్దతు ప్రకటించి స్వయాన వచ్చి పాల్గొని ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లోనే హాస్పటల్కు అవసరమయ్యే నిధులు కేటాయించాలని ఆయన కోరారు

## ఉగాది పర్వదినాన ట్రాఫిక్ నియమాలు పాటించండి: ఎస్ఐ సత్యానందం సూచనలు

- పండగ సందర్భంగా రద్దీ పెరిగే అవకాశాలు
- అప్రమత్తంగా ఉండాలని వాహనదారులకు విజ్ఞప్తి
- భద్రతే ప్రధాన లక్ష్యం ట్రాఫిక్ పోలీసుల సూచనలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 18:** మియాపూర్ ట్రాఫిక్ ఎస్ఐ సత్యానందం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ రోజుల్లో నగరంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాల వద్ద రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని చెప్పారు. అందువల్ల వాహనదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పండుగ సమయంలో చాలామంది కుటుంబాలతో కలిసి బయటకు వెళ్లడం, షాపింగ్, దేవాలయ దర్శనాలు చేయడం వల్ల ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ఉపయోగించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. అలాగే, వేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్ లో వెళ్లడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. పండుగ ఆనందం విషాదంగా మారకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రవర్తించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమైన కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిబ్బంది నియమించబడతారని, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగ రోజున చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే సురక్షితంగా ఉగాది పండుగను జరుపుకోవచ్చని ఎస్ఐ సత్యానందం స్పష్టం చేశారు.

## కొడకండ్ల ఆసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ: సర్పంచ్ క్రాంతి కుమార్ హర్షం



**తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 18 :** అసెంబ్లీ వేదికగా కొడకండ్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం అభివృద్ధి గురించి ప్రస్తావించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి నిర్ణయంపై రామవరం గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం 7 పడకలతో ఉన్న కొడకండ్ల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమైన అంశాలను పంచుకున్నారు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను గుర్తించి, అత్యవసర వైద్య సేవల కోసం అసెంబ్లీలో గళం విప్పడం ఎమ్మెల్యే గారి పనితీరుకు నిదర్శనమని కొనియాడారు. ఎమ్మెల్యే స్వయంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కలిసి వినతిపత్రం అందజేయడం, దానికి మంత్రి గారు స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇవ్వడం శుభపరిణామన్నారు. ఈ ఆరోగ్య కేంద్రంపై ఆధారపడి ఉన్న 21 గ్రామ పంచాయతీల ప్రజలకు, ముఖ్యంగా 11 గిరిజన తండాల నిరుపేదలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసుపత్రి విస్తరణతో ఉమ్మడి మండలంలోని 17 గ్రామాలు, 30 తండాల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కొడకండ్ల ఆసుపత్రి అభివృద్ధిని విస్మరించడం వల్ల సామాన్య ప్రజలు నాణ్యమైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి రామవరం గ్రామ ప్రజల తరపున క్రాంతి కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పంతంగి టోల్ గేట్ వద్ద అక్రమ గంజాయి పట్టివేత





**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 19:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి-65 పంతంగి టోల్ గేట్ వద్ద ఆటోలో తరలిస్తున్న 60.685 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. ఉమ్మడి నల్గొండ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎ. శ్రీనివాస్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్అధికారి ఎం.విష్ణు మూర్తి ల ఆదేశాల మేరకు రామన్నపేట ఎస్ హెచ్ ఓ ఆర్. బాలోజి నాయక్ మరియు మోత్కూర్ ఎస్ హెచ్ ఓ కె. రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పంతంగి టోల్గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదం గా వస్తున్న ఒక ఆటోను ఆపి తనిఖీ చేయగా దానిలో 60.685కిలోల ఎండు గంజాయి లభ్యమైందని. ఈ గంజాయి ని ఏ1 గా మహారాష్ట్ర కు చెందిన గంగా బాయ్ పాండు రంగ్ చౌహన్, ఏ2గా కమల్ అర్జున్ మోహితే, ఏ3 గా విజయ్ ఆసరం గోరపడే, నల్గొండ కు చెందిన వ్యక్తి వల్లపు దాసు వేణు కుమార్ ఏ4గా ఉండగా, వీరంతా ఒడిశా రాష్టం లోని భరంపూర్ నుండి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర కి తరలిస్తూ పట్టుబడ్డారని. తదుపరి విచారణ నిమిత్తం ఈ గంజాయిని, 1 ఆటో , 2సెల్ ఫోన్, ముద్దాయిలను మరియు ముద్దాయి వద్ద గంజాయి ( వీటి మొత్తం విలువ సుమారు రూ.25 లక్షలు)రామన్నపేట ఎక్సైజ్ స్టేషన్ కి తరలించడం జరిగిందని బాలోజీ నాయక్ తెలిపారు. ఈ తనిఖీల లో ఎస్ఐలు ఎన్. శంకర్, బి. శివ కృష్ణ, పి. సత్యనారాయణ కానిస్టేబుల్స్ తిరుమలేష్, రావాజీ, అనిల్, కృష్ణ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, వెంకట్, రహమాన్, రమేష్ రెడ్డి , సోనీ, స్వప్న లు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సంఘం సంఘీభావం



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 19:** రామన్నపేట మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వంద పడకల ఆసుపత్రి కోసం చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు వివిధ వర్గాల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు, సభ్యులు దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలంటే వంద పడకల ఆసుపత్రి అత్యవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆసుపత్రి ఏర్పాటుకు స్పష్టమైన హామీతో పాటు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన సమస్యపై జరుగుతున్న ఈ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. దీక్షలో పాల్గొంటున్న నాయకుల ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడిచి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆవనగంటి స్వామి, జిల్లా కమిటీ మెంబెర్స్ పొన్నం ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్, మండల కమిటీ సభ్యులు ఆవనగంటి నాగేష్, రజక వృత్తిదారుల సభ్యులు సిర్సానగండ్ల నర్సింహ, వడ్లకొండ పద్మ, బొడ్డుపల్లి సంధ్య, గంప పద్మ, సిర్సానగండ్ల పెద్ద నర్సమ్మ, మండల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షలకు మద్దతు తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటిన వికాస్ విద్యార్థి






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మార్చి 18:** జేఈఈ మెయిన్స్ లో స్థానిక వికాస్ హై స్కూల్ విద్యార్థి సత్తా చాటాడు. 2022-23 టెన్త్ బ్యాచ్ కు చెందిన ఎన్.దినేష్ 2026 జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో 99.86 శాతం మార్కులు సాధించి విజయ దుందుభి మోగించాడు. బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వికాస్ హై స్కూల్లో విద్యార్థి దినేష్, ఆయన తల్లిదండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ. ఎన్ టి ఏ విడుదల చేసిన ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో వికాస్ హై స్కూల్ విద్యార్థి దినేష్ ఉత్తమ పర్సంటైల్ సాధించడం గర్వకారణ మన్నారు. మొదటి ప్రయత్నంలోనే సత్తా చాటి పాఠశాల, తల్లిదండ్రుల పేరును విద్యార్థి నిలిపాడని కొనియాడారు. జేఈఈ, ఐఐటీ, నీట్ ఫౌండేషన్ లలో పాఠశాల ప్రత్యేకమైన శిక్షణను ఇస్తుందని, దీని ద్వారా విద్యార్థులు ఆయా పోటీ పరీక్షల్లో ఉత్తమంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దడమే పాఠశాల లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ రేవూరి వెంకన్న , పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి, ప్రిన్సిపల్ వేణుమాధవ్, నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


## గాలికుంటు వ్యాధి టీకాలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన బంజరపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 18:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బంజరుపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాలను పశువులకు మరియు బర్ల కు ఉచితంగా పశు సంవర్ధక శాఖ మరియు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత వ్యాక్సిలేషన్ కార్యక్రమాన్ని పశుపోషకులు అందరూ వినియోగించుకోగలరు. మరియు పశువులను తగు జాగ్రత్తగా కాపాడుకోవాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ మురళి మరియు వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగ శక్తి ఉచిత బస్సును ప్రారంభించిన కూటమి నాయకులు

**తొలి అక్షరం/అన్నమయ్య మార్చి 18:** పుంగనూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో బుధవారం దివ్యాంగ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు పథకంను ప్రారంభించారు. డిపో మేనేజర్ దినేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్యాంగశక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ శమీపతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా దివ్యాంగుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగ శక్తి ఉచిత బస్సును ప్రారంభించడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్



## స్వయం పరిపాలన దినోత్సవం




తొలి అక్షరం/దంతాలపల్లి మార్చి 18: స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా మేగ్య తండా గవర్నమెంట్ స్కూల్లో సర్పంచ్ గుగులోత్. మంగీలాల్ నాయక్ ఘనంగా నిర్వహించడం జరిగింది తన సొంత ఖర్చులతో పిల్లలకు. ప్రైజ్ లు ఇవ్వడం జరిగింది స్కూల్ హెడ్మాస్టర్ స్కూల్ టీచర్ గ్రామ పెద్దలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభవ పరాభవం...



ఉగాది కవితాంజలి
నూతన వత్సరానికి
పరుగులు తీస్తుంది కాలం
ప్రకృతి ఒడిలో పచ్చదనం
చిగురించే ఆశల సౌధం
గడిచి విడుస్తుంది
ఒడిదుడుకుల గమనం
కలగలిపి పరుగు తీసిన కాలం
వేసే అడుగు ఆలోచనల భ్రమణం
విశ్వావసు పోతూ పరాభవం తీసుకొచ్చె
బంధాల అనుబంధాలు ఎటెటో భ్రమరం
ఆశయాలోచనలు గతించిన తిమిరం
కలకలం కాలు విదిల్చి
సకాలం వైపు సాగిన సంయమనం
ప్రతి ఇంట నింపాలి ఈ ఉగాది
చేదు కారం తీపి పులుపు
ఉప్పు వగరుల కమ్మని జీవితం
షడ్రుచుల సంబంధం శుభప్రదమై
పరాభవ నామ వీక్షణం
చిగురించే కొత్తదనపు ప్రభవం

– పాల్వంచ హరికిషన్ రామన్నపేట
9502451780

## పుట్టినరోజు వేడుకలకు మాజీ గుట్ట చైర్మన్ హాజరు



తొలి అక్షరం :వలిగొండ, మార్చ్, 18: వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన 3వ వార్డు సభ్యులు మచ్చ నిత్య-నవీన్ గార్ల కుమారుడు మచ్చ ప్రజ్వల్ పుట్టినరోజు వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరైన మొగిలిపాక అభివృద్ధి ప్రదాత, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి గారు,మాజీ సర్పంచ్ ముద్దసాని శశికళ రెడ్డి గారు,వార్డు సభ్యులు పబ్బు శిరీష-బాలక్రిష్ణ,మచ్చ సునీత-స్వామి,కిరణ్ రెడ్డి గారి అభిమానులు మొగిలిపాక దుర్గయ్య,చలిచీమల క్రిష్ణ పబ్బు బాలక్రిష్ణ, గుండెపూరి ఉపేందర్,రాపోతుల శ్రీకాంత్,మొగిలిపాక నరేష్, జక్కుల అమరేందర్, షేక్ అజీత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం

### ఓటమి ఒక గుణపాఠం మాత్రమే.. రెట్టింపు ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్దాం: TPCC వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





తొలి అక్షరం/కోడకండ్ల మార్చి 18 : కొడకండ్ల మండలంలోని లక్ష్మక్కపల్లి మరియు రంగాపురం గ్రామాల్లో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలపై టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ, భవిష్యత్తు కార్యాచరణపై నాయకులకు, కార్యకర్తలకు ఆమె దిశానిర్దేశం చేశారు.ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు, వ్యూహాత్మక తప్పిదాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ స్థాయిలో సమన్వయ లోపం, కార్యకర్తల మధ్య ఐక్యత లేకపోవడం ఓటమికి ప్రధాన కారణాలని ఆమె అభిప్రాయపడ్డారు.గెలుపోటములు సహజం, కానీ ఓటమిని ఒక పాఠంగా మార్చుకుని ముందుకు సాగాలి అని ఆమె పేర్కొన్నారు. ఇకపై ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల కష్టసుఖాలను తెలుసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడడం ద్వారానే పార్టీపై విశ్వాసాన్ని పెంచగలమని స్పష్టం చేశారు.కార్యకర్తలే పార్టీకి ప్రాణం. చిన్న చిన్న విభేదాలను పక్కన పెట్టి, ప్రజల పక్షాన నిలబడి పార్టీని తీర్చిదిద్దుదాం అని తెలియజేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తపరిచారు. భవిష్యత్తులో అందరూ సమన్వయంతో పనిచేసి, పార్టీ విజయానికి శ్రమిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమీక్షా సమావేశం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారుడి బారసాల కార్యక్రమంలో పాల్గొన్న నెక్కొండ మండల తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ దంపతులు





తొలి అక్షరం/నెక్కొండ మార్చి 18: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గోల్కొండ సుజాత -వెంకన్న గౌడ్ ల చిన్న కుమారుడు గోల్కొండ అఖిల -అన్వేష్ కుమారుడి బారసాల కార్యక్రమంలో తొట్టెలో వెయ్యడం, నెక్కొండ కరెంటు బిక్షపతి కూతురు అఖిల దంపతుల కుమారుడికి బారసాల ఈ కార్యక్రమానికి గోల్కొండ రమ్య-సాయికుమార్ గౌడ్ ,ఆకిరానందన్,మను ఆద్య, తొర్రూర్ నవ తెలంగాణ రిపోర్టర్ సంధ్య - విజేందర్ దంపతులు , అంబాల రాంగోపాల్ దంపతులు కొయ్యడ రాంబాబు,కొయ్యడ వెంకన్న దంపతులుదీక్షకుంట్ల వారితో పాటు బంధు మిత్రుల అందరూ పాల్గొనడం జరిగింది.

## పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: ఝాన్సీ రెడ్డి



తొలి అక్షరం/కొడకండ్ల మార్చి 18: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి గారిని బుధవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రంగాపురం కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొలగాని శివ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మేడం ఆశీస్సులు తీసుకోగా, నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు మరియు సోషల్ మీడియా ప్రాధాన్యతపై చర్చించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు ఆరోపణలను, అసత్య ప్రచారాలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని సోషల్ మీడియా శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్, గ్రామ అధ్యక్షులు సోమారపు ఐలయ్య, వివిధ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు యూత్ విభాగం నాయకులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్ష ఫలితాల్లో సత్తాచాటిన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు



తొలి అక్షరం/పినపాక, మార్చి 18: నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం పొందడం అనేది చాలా మంది గ్రామీణ మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల కల. కానీ ఈ పరీక్షలకు సిద్ధమయ్యే సమయంలో వారు ఎదుర్కొనే కష్టాలు కూడా చాలా ఉంటాయి. కానీ ఎటువంటి ఆటంకాలు ఎదురైనా క్రమశిక్షణ, చదువుపై పట్టుదలతో ఆ ఇద్దరు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఆ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేసి నవోదయ పాఠశాలలో సీటు సాధించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రానికి చెందిన గనగాని ప్రవీణ్-స్రవంతి దంపతుల కుమారుడు గనగాని జస్వంత్ గౌడ్ ,ఏడూళ్ల బయ్యారం గ్రామానికి చెందిన బుయ్యవరపు భాస్కర సూరి- రమ్య దంపతుల కుమారుడు బుయ్యవరపు దేవి శ్రీ చరణ్ నవోదయ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిప్రభుత్వం బుధవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ ఘనత సాధించారు. ఇదే మండలంలో రాధికా కాన్సెప్ట్ స్కూల్, సెయింట్ మేరీ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న ఈ విద్యార్థులు పట్టుదలతో చదివి వేలాదిమంది పోటీపడిన ఈ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం ఎంతో గర్వంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంలో మునిగితేలారు. నవోదయ సీటు సాధించిన ఇరువురి విద్యార్థులను గ్రామస్తులు, ప్రైవేటు పాఠశాలల అధ్యాపక సిబ్బంది, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## భాష్యం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

- రతన్ టాటా నేషనల్ లెవెల్ ఓపెన్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ 2026
- ఈగల్ కుంపు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మాస్టర్ హాజీ




తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18: రంగారెడ్డి షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన రతన్ టాటా నేషనల్ లెవల్ ఓపెన్ కుంగ్ ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్ 2026 లో మా భాష్యం పాఠశాల విద్యార్థులు గ్రాండ్ ఛాంపియన్‌షిప్ కాటాస్ ఈవెంట్ లో అద్భుత విజయం సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు.మా చిన్నారుల ప్రతిభ మా పాఠశాలకు గర్వకారణంజునేరా సమ్రీన్ (4వ తరగతి),బి. నేహా (4వ తరగతి)బాష్యం హై స్కూల్, షాద్నగర్ లో విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాము. క్రమశిక్షణతో కరాటే తరగతులను నిరంతరం నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం మరియు స్వీయ రక్షణ నైపుణ్యాలను పెంపొందిస్తున్నామనీ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యూసుఫ్ తెలిపారు. ఈ విజయం మా విద్యార్థుల కష్టపాటు, శిక్షకుల మార్గదర్శకం మరియు పాఠశాల సహకారానికి నిదర్శనం.ఇలాగే మరిన్ని విజయాలు సాధించాలని భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ యూసుఫ్, ఈగల్ కుంగ్ ఫు మాస్టర్ హాజీ ఆకాంశిస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రజలందరికీ క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయి ప్రసన్న చారి



తొలి అక్షరం/పెద్ద వంగర మార్చి 18: తెలుగువారి తొలి పండుగ, నూతన సంవత్సర ఆరంభం 'ఉగాది' పర్వదినాన్ని పురస్కరించుకొని అవుతాపురం గ్రామ ప్రజలకు మరియు పెద్దంగర మండల ప్రజలందరికీ పెద్దంగర మండల బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయి ప్రసన్న చారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిలో వచ్చే మార్పులకు అనుగుణంగా కొత్త చిగురులు తొడిగే ఈ కాలం, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. **ఉగాది ప్రాముఖ్యత గురించి వివరణ:** షడ్రుచుల సమ్మేళనం: తీపి, వగరు, చేదు, ఉప్పు, పులుపు, కారం అనే ఆరు రుచుల కలయికతో చేసే ఉగాది పచ్చడి.. జీవితంలోని సుఖదుఃఖాలను, కష్టనష్టాలను సమానంగా స్వీకరించాలని మనకు బోధిస్తుందని తెలిపారు. కొత్త ఏడాదిలో గ్రహగతులు, ఆదాయ వ్యయాలు తెలుసుకోవడం మన ఆనవాయితీ అని, ఈ క్రోధినామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని కోరుకున్నారు. ఈ ఏడాది మండల ప్రజలు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ముఖ్యంగా రైతన్నల ఇళ్లు సిరిసంపదలతో తులతూగాలని మనసారా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.అవుతాపురం గ్రామస్తులు మరియు మండలంలోని ప్రతి ఒక్కరూ ఈ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సాయి ప్రసన్న చారి కోరారు.

## ఆపద్బాంధవుడు మా అభిమాన నాయకుడు అందే మోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### శ్రీధర్ వర్మ తెలంగాణ ముదిరాజ్ సంఘం పోరాట సమితి ప్రతినిధి శ్రీధర్ వర్మ



తొలి అక్షరం/షాద్ నగర్,మార్చి18: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ, షాద్నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అందే మోహన్ జన్మదిన వేడుకల్లో మాట్లాడుతూ జనాల్లో ఉంటూ జన సైనికుడుగా జన హృదయాలను దోచుకున్న అందే మోహన్ లాంటి మంచి మనసు మానవత్వం తన మనసులో ఎవరికి ఆపద వచ్చినా అన్నా అని పిలవాల్సిన అవసరం లేదు కంటికి కనిపిస్తే చాలు ముందుండి ప్రజల సమస్యల్ని తన సమస్యగా ఎదుర్కొని ప్రజా సమస్యలను తీర్చే మనసున్న మహారాజు ఇలాంటి మహానీయుడు మా షాద్నగర్ నియోజకవర్గం లో ఉండడం మాకు ఆనందకరం అని తెలిపారు ఇలాంటి అభిమాన నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ప్రజా సమక్షంలో దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువ నాయకులు గుడాల గిరిబాబు ముదిరాజ్ విట్యాలశ్రీకాంత్, చల్ల భరత్, కార్తీక్ వర్మ, డి శ్రీధర్, శేఖర్ ముదిరాజ్, రమేష్, శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగల పేరుతో ఇసుక దందా దుమ్మురేపుతోంది...!

# అధికారుల కళ్ల ముందే అక్రమాల పండుగ

**“పైసలు ఇస్తే చాలు.. ఇసుక మీది” అన్నట్టుగా సాగుతున్న వ్యవహారం**

**80కి పైగా ట్రాక్టర్లకు అనుమతులు.. ఎమ్మెల్యే హెచ్చరికలకూ లెక్కేలేదు?**

**ఫైన్ తక్కువ... ముడుపులు ఎక్కువ.. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 18:** నర్సింహులపేట మండల కేంద్రంలో పండుగల సీజన్‌ను ఆసరాగా చేసుకుని ఇసుక అక్రమ రవాణా బహిరంగంగా కొనసాగుతోందన్న ఆరోపణలు రోజురోజుకీ తీవ్ర రూపం దాలుస్తున్నాయి. “పైసలు ఇచ్చుకుంటే ఎలాంటి అడ్డంకి లేకుండా ఇసుక తీయొచ్చు” అన్నట్టుగా వ్యవస్థ మారిపోయిందని స్థానికులు మండిపడుతున్నారు. పండుగల సమయంలో నియంత్రణలు కఠినంగా ఉండాల్సిన వేళ, ఇక్కడ మాత్రం అక్రమాలకు మార్గం సుగమం అవుతుండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.సమాచారం ప్రకారం, 80కి పైగా ట్రాక్టర్లకు ఇసుక రవాణా అనుమతులు జారీ అయినట్టు తెలుస్తోంది. అయితే ఈ అనుమతులు నిబంధనల ప్రకారం ఇవ్వబడుతున్నాయా? లేక అనధికారికంగా మంజూరు అవుతున్నాయా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే అక్రమ ఇసుక రవాణాపై హెచ్చరికలు చేసినప్పటికీ, వాటికి ఎలాంటి ప్రాముఖ్యత ఇవ్వకుండా వ్యవహారం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక తవ్వకాలు, రవాణాపై పర్యవేక్షణ బాధ్యతలు ప్రధానంగా రెవెన్యూ శాఖ తహసీల్దార్, మండల రెవెన్యూ అధికారులు ( ఎమ్మార్వో ), గనుల శాఖ (మైనింగ్ డిపార్ట్‌మెంట్) అధికారులు, అలాగే పోలీస్ శాఖకు చెందిన సిబ్బందిపై ఉంటాయి. అవసరమైన చోట ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు కూడా తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. కానీ ఇన్ని విభాగాలు ఉన్నప్పటికీ, నేలమీద పరిస్థితి మాత్రం విరుద్ధంగా కనిపిస్తున్నదని స్థానికులు అంటున్నారు.పట్టుబడిన ట్రాక్టర్లకు విధించే ఫైన్లు తక్కువగా ఉండటం, అదే సమయంలో ముడుపులు ఎక్కువగా వసూలవుతున్నాయన్న ఆరోపణలు మరింత సంచలనంగా మారాయి. “ఫైన్ కంటే ముడుపులే పెద్దవి” అన్న భావనతో వ్యవహారం సాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు లేని సమయంలో పూర్తిగా నియంత్రణ కోల్పోయిన పరిస్థితి నెలకొన్నట్లు కనిపిస్తున్నదని వారు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, రెవెన్యూ, మైనింగ్, పోలీస్, ట్రాన్స్‌పోర్ట్ శాఖల సమన్వయంతో ప్రత్యేక దాడులు నిర్వహిం చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పండుగల పేరుతో సహజ వనరుల దోపిడీ కొనసాగకుండా కట్టడి చేసి, నిబంధనల అమలు పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు

**• పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18:** షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణంలో నేడు ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో విద్యార్థులు ఉగాది పచ్చడి తయారుచేసి పాఠశాల విద్యార్థులకు అందరికీ అందజేశారు. భాగంగా సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ముందుగా ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ విశిష్టతపై పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడారు. వీరు మాట్లాడుతూ పండగ ప్రాముఖ్యతను వివరిస్తూ ఉగాది పండుగను తెలుగు ప్రజలు కొత్త సంవత్సరంగా జరుపుకుంటారు, ఇది చైత్ర శుక్ల పాడ్యమి నాడు వస్తుంది, బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించాడని నమ్ముతారు కాబట్టి ఈ రోజున ఉగాది పండుగను జరుపుకుంటారు.ఈ రోజును సృష్టి ఆరంభానికి గుర్తుగా,ఉగాది తెలుగు ప్రజల నూతన సంవత్సరంగా పరిగణించబడుతుంది.

# బ్రెయిన్ ట్యూమర్‌తో ఒక వ్యక్తి మృతి



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18:** ఓం శివ శక్తి ఐరన్ అండ్ స్పాంజ్ కంపెనీ లో పని చేసే సౌరభ్ కుమార్ యాదవ్ అనే వ్యక్తి తేదీ 16.03.2026 నాడు మధ్యాహ్నం సమయములో కళ్ళు తిరిగి పడిపోగా, చికిత్స నిమిత్తం ప్రైమరీ హెల్త్ సెంటర్ మొగిలిగిద్ద తీసుకు పోయి వైద్యం చేయించగా, అయినను తగ్గక పోవటం తో తేదీ 16.03.2026 నాడు ఆదిత్య న్యూరో హాస్పిటల్ వెళ్ళి చూయించుకొగా స్కానింగ్ లో బ్రెయిన్ ట్యూమర్ అని తేలడంతో, అక్కడినుండి ఏబీవీ హాస్పిటల్ కి వెళ్లగా, వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళమని చెప్పగా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ షాద్నగర్ తీసుకొనిపోగా అప్పటికే సదరు వ్యక్తి చనిపోయాడని డ్యూటీ డాక్టర్ లు చెప్పినరాని ఫిర్యాదు ఇవ్వగా, షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో Cr.No.232/2026 U/S194 BNSS కింద కేసు నమోదు చేసి, కేసులో భాగంగా ౹ావీజు చేయించి, సౌరభ్ యొక్క మృతదేహం ను వారి రక్త బందులకు అంతిమ కార్యక్రమాల నిమిత్తం అప్పగించడం జరిగింది.

# పండుగల సందర్భంగా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, సఖ్యతతో, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలి

**ఉగాది, రంజాన్ పండగల దృష్ట్యా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి సమావేశం**

**శాంతి సమావేశం నిర్వహించిన ఏసీపీ లక్ష్మీనారాయణ**

**శాంతి సమావేశానికి హాజరైన వివిధ మతాల ప్రముఖులు, మత పెద్దలు, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18:** షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉగాది మరియు రంజాన్ పండగల సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు శాంతి సమావేశం ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. షాద్ నగర్ పట్టణం మరియు పరిసర గ్రామాలకు చెందిన వివిధ మతాల ప్రముఖులు, మత పెద్దలు, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గౌరవనీయ పౌరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు మరియు పౌరులు ఉగాది మరియు రంజాన్ పండుగలను పరస్పర గౌరవభావంతో, సోదరభావంతో, ప్రశాంతంగా జరుపుకోవాలని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండుగల సందర్భంగా శాంతి భద్రతల కోసం అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తిగా చేయబడతాయని హామీ ఇచ్చారు. అలాగే ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినా లేదా ఏ మతానికి చెందిన వారి మతభావాలను దెబ్బతీసే చర్యలు చేపట్టినా, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ శాంతి సమావేశాన్ని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నిర్వహించారు. సమావేశంలో అన్ని మతాలకు చెందిన ప్రముఖ నాయకులు, మత పెద్దలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.పండుగల సందర్భంగా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, సఖ్యతతో, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని పోలీసు అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**

**నూతన ఎమ్మార్వో ముంతాజ్ బేగంను సన్మానించిన ఎర్రోళ్ల జగన్, హరినాథ్ రెడ్డి,దయానంద్ గుప్తా**

**ఉగాది,రంజాన్ పండుగ శుభాకాంక్షలు: సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18:** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.కొత్తూరు మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన ముంతాజ్ బేగంను సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, సర్పంచ్ దయానంద్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందుగా ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వారి సమస్యలు తీర్చే అధికారులను ఎప్పటికీ గుర్తుంచుకుంటారు అని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.

# కానుక కాదిది బాధ్యత..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ముస్లింలకు రంజాన్ తోఫాల పంపిణీ..**

**నియోజకవర్గానికి 1000.. మున్సిపాలిటీకి 250**

**అందరికీ అందిస్తాం: ఎమ్మెల్యే**





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18:** రంజాన్ తోఫా అనేది కేవలం ముస్లింలకు ఇచ్చే కానుక మాత్రమే కాదని.. అన్ని మతాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం నియోజకవర్గానికి 1000, పురపాలికకు 250 తోఫాలు వచ్చాయని, పండుగలోపు ప్రతి ఒక్కరికి వీటిని అందిస్తామని వెల్లడించారు, ముస్లింల ప్రశాంతమైన వాతావరణంలో ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని సూచించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి ప్రస్తుతం వేడుకలు నిర్వహించుకోబోతున్న ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ వేడుకల నిమిత్తం ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద అన్ని వసతులు కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. మున్సిపాలిటీ చైర్మన్ అగ్గునూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, వావిలాల సుజీవన్, జమ్రుద్ ఖాన్, ఎండి ఇబ్రహీం, ముబారక్ అలీ ఖాన్, కౌన్సిలర్ దిలీప్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అందేమోహన్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకున్న అందె మోహన్**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 18:** షాద్ నగర్ మున్సిపాలిటీ 14వ కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ జన్మదినశీ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మర్యాద పూర్వకంగా కలిసి తన జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ఆశీస్సులు తీసుకున్న వైస్ చైర్మన్ అంధే మోహన్ ముదిరాజ్,ఈ సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ,మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మహమ్మద్ ఇబ్రహీం ముబారక్ అలీ ఖాన్,సయ్యద్ ఖదీర్, వెలిజర్ల గ్రామ సర్పంచ్ బాబు నాయక్ రవి మార్గం రాజేష్ కుమార్ శీను నాయక్,సుజీవన్, బాలరాజు గౌడ్ జంగా నరసింహులు కుమారస్వామి గౌడ్,ఇసాక్, తుపాకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# వయసు చిన్నది... ఆశయాలు పెద్దవి: ప్రజా సంక్షేమంలో ముందుండే యువ నాయకుడు అందే మోహన్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి18:** షాద్‌నగర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ అందే మోహన్ జన్మదినాన్ని సందర్భంగా ప్రజలు, అభిమానులు శుభాకాంక్షల వెల్లువ వెల్లువెత్తించారు. ప్రజ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి, సేవాభావంతో హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న యువ నాయకుడిగా ఆయన పేరు పొందారు.పట్టణ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువత అభ్యున్నతి కోసం అంకితంతో కృషి చేస్తున్నారు. సామాన్యులతో సన్నిహితంగా మెలిగి, వారి సమస్యలకు వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకత. స్థానికులు ఈ సేవా భావాన్ని అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అందే మోహన్ ఇలాగే ప్రజాసేవలో ముందుకు సాగి మరింత ఉన్నత స్థానాలకు చేరాలని కోరుకుంటూ అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 'ఉస్తాద్'కి హైలైట్ గా నిలిచే విలనిజం!

'ఉస్తాద్ భగత్ సింగ్' .. మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాపై ఒక రేంజ్ లో అంచనాలు ఉన్నాయి. అడ్వాన్స్ బుకింగ్స్ దగ్గర నుంచి ప్రతి విషయంలోను ఈ సినిమా కొత్త రికార్డులను సృష్టించడం ఖాయమనే అభిప్రాయంతో అభిమానులు ఉన్నారు. శ్రీలీల – రాశీ ఖన్నా కథానాయికలుగా నటించిన ఈ సినిమాలో, ప్రతినాయకుడిగా పార్తీబన్ కనిపించనున్నాడు. కోలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలు, కొంతకాలంగా తెలుగులో విలన్ రోల్స్ చేస్తూ వెళుతున్నారు. పవర్ఫుల్ విలన్ గా తెలుగు తెరపై కనిపించడానికి వాళ్లు ఎంతమాత్రం వెనకాడటం లేదు. ఆ జాబితాలో అర్జున్ .. అరవింద్ స్వామి .. విజయ్ సేతుపతి వంటి స్టార్స్ కనిపిస్తున్నారు. తాజాగా ఆ వరుసలోకి పార్తీబన్ చేరిపోయాడు. తమిళంలో సీనియర్ హీరోగా .. దర్శక నిర్మాతగా పార్తీబన్ కి మంచి ఇమేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ఈ జనరేషన్ తెలుగు ఆడియన్స్ కి పార్తీబన్ అంతగా తెలియదు. ఎందుకంటే నేరుగా ఆయన తెలుగులో చేసిన సినిమాలు చాలా తక్కువ. తమిళ సినిమాల అనువాదాలు ద్వారానే ఆయన ఇక్కడి ఆడియన్స్ కి తెలుసు. అలాంటి పార్తీబన్ ఈ సినిమాలో పవర్ఫుల్ విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఆయన పాత్రను హరీశ్ శంకర్ చాలా డిఫరెంట్ గా డిజైన్ చేశాడట. ఈ పాత్ర ఈ సినిమా హైలైట్స్ లో ఒకటిగా నిలుస్తుందని అంటున్నారు. విలక్షణమైన విలనిజంతో పార్తీబన్ ఏ రేంజ్ లో మెప్పిస్తాడో చూడాలి మరి.





# హీరోల ఆలోచనా విధానంపై తాప్సీ విమర్శలు

బాలీవుడ్ 'ఫైర్ బ్రాండ్' తాప్సీ పన్ను తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో మరోసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అగ్ర హీరోల అభద్రతా భావం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.తాప్సీ తన తాజా ఇంటర్వ్యూలో హీరోల ఆలోచనా విధానాన్ని ఎండగట్టింది. కథానాయికలకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్లో నటించడానికి చాలా మంది స్టార్ హీరోలు సిద్ధంగా లేరని ఆమె విమర్శించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని తాప్సీ పంచుకుంది."ఒక సినిమాలో నేను డబుల్ రోల్ చేస్తున్నప్పుడు, సదరు హీరో ఆ ప్రాజెక్ట్‌ను రిజెక్ట్ చేశాడు. దానికి ఆయన చెప్పిన కారణం ఏంటంటే.. సినిమాలో హీరోయిన్ పాత్రకు ఎక్కువ నిడివి, ప్రాధాన్యత ఉంటే చివరకు ప్రేక్షకుల సానుభూతి, ప్రశంసలు ఆమెకే దక్కుతాయని ఆయన భయపడ్డాడు. అంతకుముందే ఆ హీరోతో తాను కలిసి పనిచేసినప్పటికీ... కేవలం తన పాత్రకు ప్రాధాన్యత ఎక్కువగా ఉందనే అభద్రతా భావంతో ఆయన వెనక్కి తగ్గడం నన్ను ఆశ్చర్యపరిచింది" అని తాప్సీ వెల్లడించింది.కేవలం సీనియర్ హీరోలే కాదు, ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువ హీరోలు కూడా హీరో పాత్ర నిడివి తక్కువగా ఉంటే అటువంటి సినిమాలకు దూరంగా ఉంటున్నారని ఆమె విమర్శించింది. హీరోయిన్ డామినేట్ చేస్తుందనే భయంతో మంచి కథలను వదులుకోవడం వల్ల చిత్ర పరిశ్రమలో సమానత్వం అనేది ప్రశ్నార్థకంగా మారుతోందని ఆమె అభిప్రాయపడింది. ప్రస్తుతం తాప్సీ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయాల్లోకి రావడంపై క్లారిటీ ఇచ్చిన నారా రోహిత్

టాలీవుడ్ నటుడు నారా రోహిత్ తన రాజకీయ రంగప్రవేశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అటు సినీ, ఇటు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన భవిష్యత్ ప్రణాళికలపై స్పష్టతనిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడి కుమారుడిగా, లోకేశ్ కు సోదరుడిగా రాజకీయ నేపథ్యం ఉన్నప్పటికీ... రోహిత్ ఇప్పటి వరకు సినిమాలకే పరిమితమయ్యారు. తాజాగా ఆయన మాట్లాడుతూ, "కచ్చితంగా రాజకీయాల్లోకి వస్తాను. కానీ దానికి ఇంకా సమయం ఉంది. సరైన సమయంలో నా రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తాను" అని తెలిపారు. ప్రస్తుతం తన పూర్తి దృష్టి సినిమాలపైనే ఉందని, వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించడమే తన మొదటి ప్రాధాన్యత అని వెల్లడించారు.



# ఆల్-టైమ్ రికార్డులపై కన్నేసిన 'ధురంధర్ 2'

రణ్‌వీర్ సింగ్ హీరోగా, ఆదిత్య ధర్ దర్శకత్వంలో రాబోతున్న 'ధురంధర్ 2' చిత్రం విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టిస్తోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో కనిపిస్తున్న అసాధారణమైన క్రేజ్, అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలో రికార్డులు సృష్టిస్తోంది. ఈ ప్రభంజనం ఎంతలా ఉందంటే, ముంబైలోని ఐకానిక్ థియేటర్ మరాఠా మందిర్‌లో దశాబ్దాలుగా ప్రదర్శితమవుతున్న షారుఖ్ ఖాన్ 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే' (డీడీఎల్‌జే) షో సమయాన్ని కూడా మార్చాల్సి వచ్చింది.'ధురంధర్ 2' నిడివి దాదాపు 3 గంటల 55 నిమిషాలు ఉండటంతో థియేటర్లు షోలను సర్దుబాటు చేయడంలో తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇందులో భాగంగా ఇవాళ్టి నుంచి మరాఠా మందిర్‌లో డీడీఎల్‌జే ప్రదర్శనను ఉదయం 10 గంటలకు మార్చారు. గత మూడు దశాబ్దాలుగా ప్రతిరోజూ ఉదయం 11:30 గంటలకు ప్రదర్శించబడుతూ వస్తోంది. దశాబ్దాల చరిత్రలో డీడీఎల్‌జే షో సమయం ఇలా మారడం ఇదే తొలిసారి. ఈ థియేటర్‌లో 'ధురంధర్ 2' ను మధ్యాహ్నం 1:15, సాయంత్రం 5:30, రాత్రి 9:45 గంటలకు ప్రదర్శించనున్నారు. దేశవ్యాప్తంగా పలు థియేటర్లు అర్ధరాత్రి, తెల్లవారుజామున కూడా ప్రత్యేక షోలను ప్లాన్ చేస్తున్నాయి. గతంలో 'పుష్ప 2', 'యానిమల్' వంటి భారీ చిత్రాలకు ఇలాంటి మార్పులు జరిగినప్పటికీ, ఒక హిందీ సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ దశలోనే ఈ స్థాయిలో ఏర్పాట్లు జరగడం ఇదే మొదటిసారి.ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆల్-టైమ్ రికార్డులపై కన్నేసింది. అడ్వాన్స్ బుకింగ్స్ సరళిని గమనిస్తే, తొలిరోజు వసూళ్లలో షారుఖ్ ఖాన్ 'జవాన్' రికార్డును 'ధూరందర్ 2' అధిగమించేలా కనిపిస్తోంది. 'జవాన్' తొలిరోజు హిందీలో రూ. 65.50 కోట్లు, దేశవ్యాప్తంగా రూ. 75 కోట్లు వసూలు చేసింది. ఇప్పటికే 'ధురంధర్ 2' అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా రూ. 30.31 కోట్లు రాబట్టింది. 'జవాన్' రికార్డును అందుకోవాలంటే మరో రూ. 35 కోట్ల వరకు అవసరం.అయితే, హిందీ చిత్ర పరిశ్రమలో ఆల్-టైమ్ హైయెస్ట్ ఓపెనర్ రికార్డు ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప 2' పేరిట ఉంది. ఈ చిత్రం తొలిరోజు హిందీలో రూ. 72 కోట్లు, పాన్-ఇండియా స్థాయిలో రూ. 164.25 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడు 'ధురంధర్ 2' ఈ భారీ రికార్డును సవాలు చేస్తుందో లేదోనని సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి విడుదలకు ముందే 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద పెను తుపానుకు సంకేతాలు పంపుతోంది.







# 'పెద్ది' సెట్స్‌లో క్రికెటర్ తిలక్ వర్మ..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'. గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా సెట్స్‌లో తాజాగా టీమిండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సందడి చేశాడు. ఈ అనూహ్య పరిణామం చిత్ర యూనిట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ విషయాన్ని దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు. రామ్ చరణ్, తిలక్ వర్మ కలుసుకున్న వీడియోను పంచుకుంటూ... "టీ20 ప్రపంచకప్ ఛాంపియన్ తిలక్ వర్మ 'పెద్ది' సెట్స్‌ను సందర్శించారు. సినిమాలోని కొన్ని క్రీడా నేపథ్య సన్నివేశాలను చూసి ఆయన చాలా ఇంప్రెస్ అయ్యారు" అని పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు సినిమాను ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి ధ్రువీకరించారు.సెట్స్‌లో జరిగిన ఈ భేటీలో తిలక్ వర్మ సినిమాలోని కొన్ని కీలక స్పోర్ట్స్ సీక్వెన్స్ ఫుటేజ్‌ను వీక్షించినట్లు సమాచారం. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా ఆ సన్నివేశాల్లోని భావోద్వేగాలను చూసి ఆయన చాలా బాగున్నాయని ప్రశంసించినట్లు చిత్రవర్గాలు తెలిపాయి. తిలక్ వర్మ లాంటి ఒక ప్రొఫెషనల్ క్రీడాకారుడి నుంచి వచ్చిన ఈ ప్రశంస, తాము తీస్తున్న సన్నివేశాలు ఎంతో వాస్తవికంగా, ఉద్వేగభరితంగా ఉన్నాయనే నమ్మకాన్ని చిత్ర బృందంలో మరింత పెంచిందని తెలుస్తోంది.




ఈ సందర్భంగా రామ్ చరణ్, తిలక్ వర్మను ప్రత్యేకంగా అభినందించి, తన ఆటోగ్రాఫ్‌తో కూడిన 'పెద్ది' సినిమా బ్యాట్‌ను బహుమతిగా అందించారు. అనంతరం తిలక్ వర్మ చిత్ర యూనిట్‌ను ఉద్దేశించి తెలుగులో మాట్లాడటం అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ వంటి స్పెట్జెన్ సాంకేతిక నిపుణుల పనితనం సినిమా స్థాయిని పెంచుతోంది.

# పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## - టీవైజెఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు డా జితేందర్ రావు తనుగుల

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మార్చి18:** టీవైజెఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు డా జితేందర్ రావు తనుగుల తరపున మీ అందరికీ ఉగాది శుభాకాంక్షలు.కొత్త ఆశలతో కొత్త ఆకాంక్షలతో సరికొత్త ఉత్సాహంతో మొదలవుతున్న ఈ పరాభవ నామ సంవత్సరంలో మీరు అనుకున్న పనులన్నీ దిగ్విజయంగా పూర్తి కావాలని మనసారా కోరుకుంటున్నాను వసంత రుతువుల్లో విరిసే పూల లాంటి సంతోషాలు ఉగాది పచ్చడి లాంటి తీపి జ్ఞాపకాలు చేదు జ్ఞాపకాలు పులుపు జ్ఞాపకాలు మీ జీవితంలో నిండాలని ఆశిస్తూ అందరికీ పరాబావా నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు పరాబావ నామ సంవత్సరములో మీరు మీ కుటుంబం సర్వతా ముఖాభివృద్ధి సాధించాలని ఆయురోగాలతో ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను ఉగాది పచ్చడిలా జీవితంలో కష్ట సుఖాలను సామాదృష్టితో స్వీకరిస్తూ ఆనందంగా సాగిపోవాలని ఆశిస్తున్నాను ఉగాది పండుగ సందర్భంగా మీ కుటుంబంలో సిరిసంపదలు కలగాలని కోరుకుంటున్నాను ఉగాది నాడు మనం గమనించే రెండు ముఖ్యమైన విషయాలు మొదటిది ఉగాది పచ్చడి రెండవది పంచాంగం శ్రావణం అంటే ప్రతి సంవత్సరం ఒక వేద పండితుడి ద్వారా తెలుగు క్యాలెండర్ లో ఉన్న పంచాంగం వినడం జరుగుతుంది.ఈ పండుగ పరా బావ కొత్త సంవత్సరంకు నాంది పలుకుతుంది ఈరోజే బ్రహ్మదేవుడు ఉగాది తెలుగు వారికి తొలి పండుగ మరి ఈ స్పెషల్ డే రోజున మీ స్నేహితులకు మీ బంధువులకు మీ ప్రియమైన వారికి అందంగా పరాభవం నామ సంవత్సరం పలకబడుతుంది.

